# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 08.12.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:46

www.vishalabharati.com




## అంగరంగ వైభవంగా ప్రజాపాలన విజయోత్సవాలు

- తెలంగాణ విశిష్టత తెలిపేలా పాటలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏ మైదానం తెలంగాణ విశిష్టతను తెలిపే పాటలతో

..మిగతా 3 లో





# కేసీఆర్.. ప్రజల్లోకి రా..!

- ఏడాదిలో ఏనాడైనా ప్రతిపక్ష పాత్ర పోషించావా
- గెలిస్తే అధికార పెత్తనం.. ఓడితే దాక్కుంటారా..?
- ఇది కేసీఆర్ స్థాయికి తగదు
- కేటీఆర్, హరీష్ రావు గాలి బ్యాచ్
- వారిద్దరినీ కేసీఆర్ ప్రజలపైకి వదిలారు
- ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసినా అడ్డుకుంటున్నారు
- తెలంగాణ కోసం మంత్రి పదవి వదిలేసిన గొప్ప వ్యక్తి మా వెంకన్న
- నల్లగొండ అంటేనే పోరాటాల గడ్డ
- ఆత్మబలిదానం చేసిన శ్రీకాంతచారి నల్లగొండ వ్యక్తే
- కేసీఆర్ హయాంలోనే నల్లగొండకు తీవ్ర నష్టం
- సంక్రాంతి తర్వాత రైతుభరోసా నిధులిస్తాం
- నల్లగొండ సభలో సీఎం రేవంత్ రెడ్డి



## ఎస్ఎల్‌బీసీ పనులు రెండేళ్లలో పూర్తిచేస్తాం

- ప్రాజెక్టును అడ్డుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- ఎస్ఎల్‌బీసీకి ఆర్ఆర్‌గా పేరు పెట్టుకున్నా
- కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదు కూలేశ్వరం
- నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేది
- జిల్లాను బంగారు కొండగా మారుస్తాం
- బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ప్రారంభంతో నా జన్మ ధన్యమైంది
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

..మిగతా 2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

2014 జూన్ 2కు ఎంత ప్రాధాన్యత ఉందో.. 2023 డిసెంబర్ 7కు అంతే ప్రాధాన్యత ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ కోసం పదవి త్యాగం చేసిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ వచ్చే వరకు మంత్రి పదవి అవసరం లేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదని అన్నారు. నల్గొండ జిల్లాలోని మెడికల్ కాలేజీలో జరిగిన తొలి ఏడాది కాంగ్రెస్ పాలన కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీలు చామల, జయవీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు

..మిగతా 2 లో



## ప్రాణం తీసిన మద్యం మత్తు

- యాదాద్రి జిల్లాలో ఘోర ప్రమాదం..
- కారు చెరువులోకి దూసుకెళ్లి ఐదుగురి మృతి

3 లో

## ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు

- ఏటా రూ. 20 వేల కోట్ల పంపిణీ
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

3 లో



## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి..

- కేసీఆర్‌కు మంత్రి పొన్నం ఆహ్వానం.. ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ
- మంత్రి పొన్నంకు లంచ్‌ట్రీట్ ఇచ్చిన కేసీఆర్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుంది. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి.. ఆహ్వాన పత్రికను అందజేశారు.కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందానికి.. మాజీ ఎంపీ

..మిగతా 3 లో

## తెలంగాణలో అధికారం మాదే..



- బీజేపీతోనే మార్పు సాధ్యం
- మాయల ఫకీర్‌లా రేవంత్ సర్కార్
- అన్నివర్గాల ప్రజలను మోసం చేసింది
- అధికారాన్ని స్వార్థం కోసం వాడుకుంటున్నారు
- ప్రాంతీయ పార్టీలపై ఆధారపడే పార్టీ కాంగ్రెస్
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. శనివారం నాడు సరూర్‌నగర్‌లోని బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన..కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ

..మిగతా 3 లో

## కోడెల విక్రయం అవాస్తవం

- ప్రభుత్వంపై బురదజల్లేందుకు కుట్రలు
- నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణ
- ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కోడెల పంపిణీ
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

3 లో

## గ్రూప్–2 పరీక్షలకు సర్వం సిద్ధం

- రాష్ట్ర వ్యాప్తంగా 1,368 కేంద్రాలు
- డిసెంబర్ 15, 16న పరీక్షలు
- 9వ తేదీ నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్

3 లో



# ఎస్ఎల్‌బీసీ పనులు రెండేళ్లలో పూర్తిచేస్తాం

- ప్రాజెక్టును అడ్డుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- ఎస్ఎల్‌బీసీకి ఆర్ఆర్‌గా పేరు పెట్టుకున్నా
- కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదు కూలేశ్వరం
- నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేది
- జిల్లాను బంగారు కొండగా మారుస్తాం
- బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు ప్రారంభంతో నా జన్మ ధన్యమైంది
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నల్లగొండలో జరిగిన కాంగ్రెస్ విజయోత్సవాల్లో మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద సొరంగం అయిన SLBC ప్రాజెక్టు ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. ఎస్ ఎల్ బీసీ ప్రాజెక్టుకోసం మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కొట్లాడానని అన్నారు. 60 శాతం పూర్తయిన ప్రాజెక్టును బీఆర్ఎస్ పాలనలో పెండింగ్ లో పెట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ఎస్ ఎల్ బీసీ పనులు వేగంగా పూర్తి చేసి రెండేళ్లలో ప్రారంభిస్తామన్నారు. నల్లగొండ కాంగ్రెస్ కు కంచుకోట.. జిల్లా ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. జిల్లా ప్రజల అండతోనే అధికారంలోకి వచ్చాం.. నల్లగొండ జిల్లాను బంగారు కొండగా మారు స్తామని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. కేసీఆర్ గురించి మాట్లాడటం దండగా... కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదు.. కూళేశ్వరం అని విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

నల్గొండ లో గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి శంకు స్థాపన చేస్తే.. సీఎం రేవంత్ రెడ్డి నిధులు కేటాయించినందుకు "ఆర్.ఆర్." గా నామకరణం పెట్టుకున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆర్.ఆర్. అంటే.. రాజశేఖర్ రెడ్డి, రేవంత్ రెడ్డి అని సభలో చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉంటే పాలన.. లేకుంటే ఫామ్ హౌస్ లో కరెక్ట్ కాదన్నారు. కేసీఆర్ SLBC ప్రాజెక్టు పట్టించుకోలేదన్నారు. కేసీఆర్ ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ కి నిధులు కేటాయిస్తే.. ప్రాజెక్ట్ పూర్తయి నల్గొండ జిల్లా కళకళలాడేదని తెలిపారు.

**నా జన్మ ధన్యమైంది : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

నా జన్మ ధన్యమైంది..

బీ.వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం జాతికి అంకితం కావడంతో తన జన్మ ధన్యమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సీఎం పర్యటన ముగిసిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు తన రాజకీయ స్వప్నంగా అభివర్ణించారు. రాష్ట్రంలో దశాబ్దకాలంలో మారిన రాజకీయ పరిణామాలతో ప్రాజెక్టు నిలిచిపోతే మనసు ఎంతో వేదనకు గురైందన్నారు.



# కేసీఆర్.. ప్రజల్లోకి రా..!

మొదటిపేజీ తరువాయి

రాజగోపాల్ రెడ్డి , వేముల వీరేశం, బాలు నాయక్, బీర్ల ఐలయ్య, మందుల శామ్యూల్ , నేతి విద్యా సాగర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి నల్గొండ వ్యక్తేనని అన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తొస్తుందని పేర్కొన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన చెందారు. ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు అధిక నష్టం జరిగిందన్నారు. నల్గొండకు కృష్ణా జలాలను తెచ్చి సస్యశ్యామలం చేస్తామన్నారు. వరి వేస్తే.. ఉరేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ వ్యాఖ్యానించారని.. మా హయాంలో వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చామని తెలిపారు. మూడురోజుల్లోనే రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులు చెల్లిస్తున్నామని, వ్యవసాయం అంటే దండగ కాదు.. పండుగ అని నిరూపించామన్నారు. అత్యధిక ధాన్యం ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డు సృష్టించిందని... గతంలో ఎమ్మెల్యేలను లాక్కొన్నా.. వెనుకడుగు వేయకుండా పోరాడామన్నారు. ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష నేత పాత్ర పోషించారా? గెలిస్తే ఉప్పొంగిపోవడం.. ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదని.. గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినా.. ప్రజల్లో ఉండి ఎంపీగా గెలిచానని సీఎం రేవంత్ తెలిపారు.

**గాలి బ్యాచ్‌ను ప్రజలపైకి వదిలారు..**

కేటీఆర్, హరీశ్ సహా గాలి బ్యాచ్‌ను కేసీఆర్ ప్రజలపైకి వదిలారని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి కార్యక్రమాలు వద్దంటే.. తెలంగాణ ఎలా ముందుకెళ్తుంది అని ప్రశ్నించారు. 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇస్తే అందులో నల్గొండ జిల్లాకు వేల ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. దేశ చరిత్రలో ఏడాది పాలనలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారని నిరూపిస్తే దిల్లీలో క్షమాపణలు చెబుతానంటూ సవాల్ విసిరారు.

**నడ్డా ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సరిపోదు..**

రాష్ట్ర ప్రభుత్వంపై జేపీ నడ్డా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరిపోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్త నల్గొండ జిల్లాలోనే రూ.2,400 కోట్లు రుణమాఫీ జరిగిందని వివరించారు. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. రూ.500కే సిలిండర్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంచింది తమ ప్రజా ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఆత్మగౌరవంతో బతికేందుకు పోలీసులకు ఆదేశాలు ఇచ్చామని, సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారని హెచ్చరించారు. కేసీఆర్ కుటుంబం చేసిన అప్పులకు రూ.65 వేల కోట్ల వడ్డీ కడుతున్నామని వెల్లడించారు.

**సంక్రాంతి తర్వాత రైతు భరోసా**

సంక్రాంతి తర్వాత రైతుభరోసా నిధులు వేస్తామని.. సన్నాలను పండిస్తే రూ.500 బోనస్ ఇస్తామన్నారు. రైతులు సన్నాలు పండించాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైతులు పండించే సన్నాలనే రేషన్ దుకాణాల్లో పంపిణీ చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో సన్నాలనే భోజనానికి వినియోగిస్తామని, రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ కొట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**50 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ**

50 వేల ఎకరాల్లో కొత్త సిటీ నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎయిర్ పోర్టు కూత వేటు దూరంలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తామన్నారు. ఫోర్త్ సిటీని కట్టే బాధ్యత తనది అని సీఎం అన్నారు. ఫోర్త్ సిటీలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మూసీని ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ**

అంతకు ముందు నార్కెట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పైలాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ ఆవిష్కరించారు. ప్రత్యేక పూజలు చేసి గంగమ్మకి పూలు చల్లారు. సీఎం వెంట ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారు.


**యాదాద్రి థర్మల్‌పవర్ ప్రాజెక్టు జాతికి అంకితం..**

అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు రెండో దశ పనులను ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దామరచర్లలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్ యూనిట్ 2 ఫొటో ప్రదర్శనను సీఎం తిలకించారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్ రెండో యూనిట్‌ను ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారు. వైటీపీఎస్ పనులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పరిశీలించారు.



**నల్గొండలోని ప్రజాపాలన విజయోత్సవ దృశ్యాలు**

















విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
08.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## అంగరంగ వైభవంగా ప్రజాపాలన విజయోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి:** మార్మోగింది. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ సారథ్యంలో ప్రత్యేకంగా సంగీతవిభావరి నిర్వహించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరై సాంస్కృతిక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. భారీగా తరలివచ్చిన ప్రజలను వందేమాతరం శ్రీనివాస్ బృందం తమ పాటలతో ఉర్రూతలూగించింది. కల్పన, సాయిచరణ్ ఆలపించిన 'పూసిన పున్నమి వెన్నెల' అంటూ సాగే తెలంగాణ గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

GENERAL NEWS



## ఎక్లాస్పూర్ లో అయ్యప్ప స్వాముల అరట్టు

**సైదాపూర్, విశాల భారతి**

మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో శ్రీ అయ్యప్ప శబరి పీఠం దగ్గర అయప్ప స్వామి మహాపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి స్వామి వారి పూజలో పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ఉదయం గ్రామ పురవీధుల గుండా కలశం అరట్టు ఊరేగింపు, స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఊరేగింపు నిర్వహించారు. నిరంజన స్వామి దేవాలయం దగ్గర వినాయకుడు, సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప స్వామిలకు చందనం, భస్మం సుగంధ ద్రవ్యాలతో, పంచామృతాభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలతో అయ్యప్ప దేవాలయం మార్మోగింది. పూజ అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలన స్వీకరించి, అన్న సంతార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి మహోత్తరమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆలోచనతో మంచి కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందకరమని భక్తులు అన్నారు. ఈ సందర్భంగా గురుస్వాములను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిక్కుల సంపత్ అయ్యప్ప స్వాములు గుండేటి శ్రీనివాస్, చిక్కుల కిరణ్,సాయి, యంసాని శ్రీనివాస్, నర్సింగొజు శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్ చెరుకు పవన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డికి అవార్డు

**భీమదేవరపల్లి, విశాల భారతి**

మండలంలోని ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డికి మహదేవ్ హరి అలియాస్ అన్నా సాహెబ్ గాడ్బోలె మెమోరియల్ అవార్డు శనివారం అందుకున్నారు. ఈ అవార్డు సహకార భారతి 8వ జాతీయ మహాసభ హాలో పంజాబ్ లోని అమృత్ సార్ లో సహకార భారతి మొదటి వర్కింగ్ ప్రెసిడెంట్ సహకార రంగంలో కృషి చేస్తున్న సంఘాలకు జాతీయ సదస్సులో సొసైటీ అవార్డును అందజేయనున్నారు. కాగా జాతీయ మహాసభల సందర్భంగా సహకార సంఘంలో అగ్రగామిగా అందిస్తున్న సేవలకు గాను ముల్కనూర్ సొసైటీ ఈ అవార్డు సొంతం చేసుకుంది. ఈ అవార్డు ఇఫ్కో డైరెక్టర్ డాక్టర్ యు.ఎస్ అవస్తి చేతుల మీదుగా శనివారం సొసైటీ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అందుకున్నారు. సమావేశంలో భారతదేశం నలుమూలల నుండి గుర్తించబడిన బాధ్యతాయుతమైన 2500 మంది ప్రముఖులు పాల్గొన్నారు.






## అయ్యప్ప సామూహిక మహా పడిపూజ

- **హాజరైన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.ఆర్. భూపతిరెడ్డి**

**ధర్పల్లి, విశాల భారతి:**

ధర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అంగరంగ వైభవంగా శ్రీ పూర్ణ పుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పూజ, గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ కార్యక్రమం సామూహిక మహా పడిపూజకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.ఆర్.భూపతిరెడ్డి విచ్చేసి మహా పడిపూజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ పూజకు మండల కేంద్రంలో అన్ని గ్రామాల నుండి వందలమంది అయ్యప్ప స్వాములు రావడం జరిగిందని ఉదయం 10 గంటలకు నవవిధ అభిషేకములు, ఒంటిగంటకు పదునెట్టంబడి పూజ, రెండు గంటలకు మహా బిక్ష ప్రసాదం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు, యువకులు,భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అందరికీ అయ్యప్ప స్వాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, గురుస్వాములు రామ్ రెడ్డి,గడ్డం తిరుపతిరెడ్డి, అంకం ఆనంద్, నూకల గంగాధర్,పాము నారాయణ,దువ్వ భూమేష్,అర్చకులు కులకర్ణి శ్రీనివాస్, గురులింగం శివయ్య ధర్పల్లి అయ్యప్ప సేవా సమితి, గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరణ

**భీమదేవరపల్లి, విశాల భారతి**

మండల విద్యాశాఖ అధికారిగా ఎం సునీత రాణిని నియమిస్తూ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ప్రతిపాదనలతోని, డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేసారు. కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న యం.సునీతా రాణిని మండల విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. శనివారం మండల విద్యాశాఖ కార్యాలయం నందు ఎం.సునీత రాణి మండల విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది సునీత రాణి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గతంలో పనిచేసిన ఎంఈఓ రిటైర్డ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన మద్యం మత్తు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ వద్ద కారు అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లింది. శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. కారు చెరువులో మునగడంతో ఐదుగురు యువకులు మృతి చెందారు. పోలీసులు వారి మృతదేహాలను వెలికితీశారు. మృతులను హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని ఆర్టీసీ కాలనీకి చెందిన హర్ష, దినేశ్, వంశీ, బాలు, వినయ్‌గా గుర్తించారు. మృతదేహాలను భువనగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు యువకులున్నారు. మణికంఠ యాదవ్ అనే వ్యక్తి కారు అద్దాలు పగులగొట్టి సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. హైదరాబాద్ నుంచి భూదాన్ పోచంపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులంతా 20 నుంచి 21 ఏళ్ల వయసు లోపు వారే. శుక్రవారం రాత్రి ఇంట్లో నుంచి వీరు బయలుదేరినట్లు సమాచారం. మద్యం మత్తులోనే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై భూదాన్ పోచంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని... ఇందులో భాగంగానే ఏటా రూ. 20వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల మేర రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పర్యాటక భవన్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు చెందిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన భట్టి.. అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో అవి మధ్య, భారీ పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ మహిళల్లోనూ వ్యాపారదక్షత ఉంటుందని.. పర్యావరణానికి హాని కలగకుండా చేసే ఉత్పత్తులను ఆదరించాలని భట్టి కోరారు.

## తెలంగాణలో అధికారం మాదే..

**మొదటిపేజీ తరువాయి:**

అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందన్నారు. ప్రజల వికాసానికి బీజేపీ పని చేస్తుందని చెప్పారు నడ్డా. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్న నడ్డా.. లోక్‌సభ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. విపక్షాలన్నీ ఏకమైనప్పటికీ మూడోసారి మోదీని గెలిపించారన్నారు. 70 ఏళ్లుగా ప్రభుత్వ వ్యతిరేకత గురించి వింటూ వచ్చామని.. మోదీ పాలనపై మాత్రం ఇంత వరకూ ఆ మాట లేదని నడ్డా చెప్పుకొచ్చారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తోందన్నారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు నడ్డా. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తోందన్నారు. బీజేపీ ఒంటరిగా 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని గుర్తు చేశారు. బీజేపీతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలవలేదన్నారు. ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందని నడ్డా ఎద్దేవా చేశారు. ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలం అని అన్నారు. అబద్ధపు హామీలతో కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

**సీఎం రేవంత్‌పై షాకింగ్ కామెంట్స్..**

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌పై జేపీ నడ్డా సంచలన కామెంట్స్ చేశారు. 'రేవంత్ గుర్తుపెట్టుకో.. కాంగ్రెస్ ఒక పరాన్నజీవి' అని వ్యాఖ్యానించారు. హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఏడాదిగా ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తూనే ఉందని విమర్శించారాయన. ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న ఏడాదికి రూ. 12 వేలు ఏమయ్యాయని జేపీ నడ్డా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. మాయలఫకీర్‌లా డ్రామాలాడుతున్నారంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయండి

**పినపాక, విశాలభారతి:**

మూడు సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం హడావిడిగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరుచేసింది. అసంపూర్తి నిర్మాణాలతో పేద ప్రజలను అయోమయానికి గురిచేసింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఆశించిన ప్రజలు అర్ధాశలతో పూర్తి నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే కరకగూడెం మండలం, కన్నాయిగూడెం గ్రామపంచాయతి, బంగారుగూడెం గ్రామంలో 2022లో 20 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసింది అప్పటి ప్రభుత్వం. కాంట్రాక్టు పొందిన సదరు కాంట్రాక్టర్ సగం వరకు పూర్తి చేసి చేతులు దులిపేసుకున్నాడు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం తీసుకొచ్చిన మెటీరియల్ ఇసుక, ఇటుక, ఐరన్, సిమెంట్ వంటి వాటిని ఇటీవల కాంట్రాక్టర్ వేరే చోటికి తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ క్రమంలో శనివారం నాడు బంగారుగూడెం గ్రామస్తులందరూ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను కలిసి వినతి పత్రం అందజేశారు. అసంపూర్ణంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి పేదల కళలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు విన్నవించినట్లు తెలిపారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఆధార్ సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడెం నాగేశ్వరరావు, కోడెం రామారావు, పూనెం విష్ణుమూర్తి ,బంగారు రామయ్య , కోడెం సత్యవతి, కోడెం గంగ,గొగ్గెలి మాణిక్యం, గొగ్గెలి రాధ పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి..

**మొదటిపేజీ తరువాయి:**

జోగినపల్లి సంతోష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశీధర్ రావు తదితరులు స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కేసీఆర్ ఆతిథ్యమిచ్చి గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ఢిల్లీలో జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు.
సర్వం సిద్ధం..తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు అంతా సిద్ధమైంది. ఎల్లుండి (9వ తేదీన) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. తెలంగాణ తల్లికి సంబంధించిన ఒక ఫొటోను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఫొటోలో ఆకుపచ్చ చీరలో తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. మెడలో కంటె, బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఎడమ చేతిలో వరి, మొక్కజొన్న కంకులు, జొన్నలు ఉన్నాయి. చెవులకు కమ్మలతో నిండుగా ఉంది.
తెలంగాణ తల్లి విగ్రహంపై వివాదం నడుస్తోంది. సచివాలంయో విగ్రహ ఏర్పాటుపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టాపన నిలిపివేయాలని.. జూలూరి గౌరీశంకర్ పిటిషన్ వేశారు. విగ్రహంలో మార్పులను వ్యతిరేకిస్తూ ఈ పిటిషన్ దాఖలైంది. విగ్రహంలో మార్పులంటే.. తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడి అని పిటిషనర్ అభిప్రాయపడ్డారు.

## వేములవాడలో కోడెల విక్రయం అవాస్తవం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారమవుతున్న తప్పుడు వార్తలను ఆమె ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో, వాటిలో కొన్ని మరణించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో మొక్కుల రూపంలో భక్తులు స్వామికి సమర్పించిన కోడెల నిర్వహణకు విధివిధానాలను రూపొందించేందుకు మే నెలలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్‌గా, పలువురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ మేరకు జీవోను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారుపాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల వ్యవసాయాధికారి జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా ఉంటే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున ఇస్తున్నామన్నారు.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కోడెల సంరక్షణ కోసం గోశాలలో సీసీ ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగు నీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. తమ ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణ చేపడుతున్న క్రమంలో కోడెలను అక్రమంగా విక్రయించారంటూ వచ్చిన వార్తలు వట్టి వదంతులేనని కొట్టిపారేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని అధికారులకు సూచిస్తుంటామని.. కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామన్నారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేశారని తెలిపారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ ఉంటుందని, అలాంటి కోడెలు బయట వారి వద్ద ఇంత వరకు ఎక్కడా దొరకలేదని చెప్పారు. ఈ వ్యవహారంపై నిజనిజాలు వెల్లడిస్తూ దేవస్థానం ఈవో స్పష్టత ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలు దెబ్బతీస్తుందంటూ అవాస్తవ ప్రచారం చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

## గ్రూప్–2 పరీక్షలకు సర్వం సిద్ధం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం చేస్తుంది. ఈ నెల 15, 16 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాల్లో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు టీజీపీఎస్సీ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 9వ తేదీ గ్రూప్ 2 హాల్ టికెట్లను టీజీపీఎస్సీ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతామని ప్రకటించింది. అభ్యర్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ నెల 15, 16 తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లతో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఉదయం సెషన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను 8.30 నుంచి 9.30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. మధ్యాహ్నం పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను 1.30 నుంచి 2.30 గంటల వరకు మాత్రమే అనుమతించనున్నారు. ఈ సమయం దాటిపోయిన తర్వాత వచ్చిన వారికి పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని టీజీపీఎస్సీ ప్రకటించింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం, 08.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## ఆటో, క్యాబ్, ట్యాక్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

సూర్యాపేట, విశాల భారతి

రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు ఉద్యోగ భద్రత లేదని, ఉపాధి గ్యారెంటీ లేదని రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆటోల క్యాబ్ డ్రైవర్ కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలో ఆటో డ్రైవర్ల సమావేశాన్ని కొడిదాల కృష్ణ అధ్యక్షతన జిల్లా కేంద్రం లో నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ కరోనా కాలంలో ఆటో, క్యాబ్ కార్మికుల కుటుంబాలకు పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, పట్టణాలను వదిలి గ్రామీణ ప్రాంతాలకు తరలి వెళ్లారన్నారు. మూడు సంవత్సరాలు కరోనా కాలంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో కుటుంబాలను పోషించుకున్నారని, దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం 2019 లో మోటార్ వాహన చట్టం తెచ్చి మోటార్ కార్మికులను మరింత ప్రమాదంలో నెట్టిందన్నారు. రవాణా కార్మికులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పని చేస్తున్నారని, వీరికి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 ఇస్తామని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని, అధికారాన్ని చేపట్టిన సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదనారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు జీవనోపాధిని కోల్పోయిందన్నారు. తమ కుటుంబాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కోడిదల కృష్ణ,కుంచం యాదగిరి,తారక రాములు,దరావత్ రాజా,షేక్ ఖజమీయ తదితరులు పాల్గొన్నారు.

### పార్టీని బలోపేతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బాల్కొండ, విశాల భారతి

బాల్కొండ నియోజకవర్గం యువజన అధ్యక్షుడుగా ఎన్నికైన చెపూర్ చరణ్ ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇటివలే జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ఎలక్షన్లలో చెపూర్ చరణ్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయాలని, ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్,జిల్లా యువజన నాయకులు ఓమాజీ నరేష్,వాక మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# భట్టి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన రామ్ చందర్

పాలకుర్తి, విశాలభారతి:



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో శనివారం పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కత్తుల రామ్ చందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిబద్ధత, అంకిత భావం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై తాను కాంగ్రెస్ లో చేరినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల సహకారంతో పాలకుర్తి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కాగా కత్తుల రామ్ చందర్ యాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం టీబీబీఏ జనగామ జిల్లా అధ్యక్షుడిగా, యాదవ సంఘం, విద్యావంతుల వేదిక జిల్లా నాయకుడిగా పాలకుర్తి ప్రజలు, యువతకు తోడ్పాటు అందించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుడిగా, తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడిగా కూడా రామచందర్ పనిచేశారు.



## బాల్కొండ మండల యువజన అధ్యక్షున్ని సన్మానించిన ఈరవత్రి

బాల్కొండ, విశాల భారతి

ఇటివలే జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ఎలక్షన్లలో బాల్కొండ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా తౌటు అరవింద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తౌటు అరవింద్ ను రాష్ట్ర ఖనిజా అభివృద్ధి చైర్మన్ అనిల్ ఈరవత్రి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నర్సారెడ్డి, కమ్మర్ పల్లి మండల అధ్యక్షుడు సుంకేట రవి, యూత్ నాయకులు నాగేంద్ర బాబు, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

పాలకుర్తి, విశాలభారతి:

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యశ్వర స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. చండిక అమ్మవారి ఆలయంలో మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణం మహా వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య

నూతనకల్, విశాలభారతి:

మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వలన నష్టపోయిన ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని,నెలకు ప్రతి డ్రైవర్ కు 15 వేల రూపాయలు ఇవ్వాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. నూతనకల్ మండల కేంద్రంలో రహదారిపై ఆటో డ్రైవర్లు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఆటో యూనియన్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికులు కుటుంబాలు పోషించుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15000 రూపాయలు ఇవ్వాలని,ఆటో& మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 2019మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, ప్రైవేట్ ఫైనాన్షియర్ల దోపిడిని అరికట్టాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి డైవర్ కి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశత్తు మృతిచెందిన డ్రైవర్ కు పది లక్షల వరకు ప్రమాద బీమా పెంచాలని, వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో &మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు తునికి వినయ్, పులుసు రవి,మురళి,నాగరాజు,కిరణ్,వేముల రవి తదితరులు పాల్గొన్నారు.



## సారా స్థావరాలపై పోలీసుల దాడులు

- దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్

దేవరప్పుల, విశాల భారతి

దేవరుప్పుల మండలంలోని సారా బట్టిల పై దాడులు నిర్వహించినట్లు దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. మండలంలోని పొట్టి గుట్ట తండాకు చెందిన మూడ విమల భర్త భద్రు తన ఇంట్లో గుడుంబా తయారు చేయడానికి బెల్లం పాకం నిలువ చేసిందని, సమాచారం రాగా అక్కడికి వెళ్లి చూసేసరికి వంద లీటర్ల బెల్లం పాకం నిలువ చేసి ఉండగా, వాటిని ధ్వంసం చేసి వారిపై చట్టరీత్యా చర్య కొరకు ఎక్సైజ్ శాఖకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోకి బెల్లం రవాణా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, సార కాసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తామని అన్నారు. ఈ ఆపరేషన్ లో దేవరుప్పుల పోలీస్ స్టేషన్ సిబ్బంది, యాకేష్, ఆంజనేయులు, ప్రవీన్ లు పాల్గొన్నారు.

## ఉగాది పచ్చడిలా రేవంత్ రెడ్డి ఏడాది పాలన

- సిపిఐ ధనుంజయ నాయుడు

పాలకీడు, విశాలభారతి:



రేవంత్ రెడ్డి ఏడాది పరిపాలన ఉగాది పచ్చడిలాగా ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ఏడాది పరిపాలన కొంచెం తీపిగా,కొంచెం చేదుగా,కొంచెం వగరుగా, కొంచెం పులుపుగా ఉన్నదని, అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారంటీలను విస్తృతంగా ప్రచారం చేసి,ప్రజా మద్దతుతో ఆనాటి అధికార పార్టీ పట్ల ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉపయోగించుకునే గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సౌకర్యం లాంటి మూడు పథకాలు అమలు చేశారని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు కొన్ని భిన్నాభిప్రాయాలు లు ఉన్నప్పటికీ 80 శాతం మంది రైతులకు 2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ జరగడం పట్ల ఆయన అభినందించారు. దీపావళికి ముందే బాంబులు పేలుస్తామన్న బాంబుల శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ని ముందుగా కట్టడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల

పాలకీడు, విశాలభారతి:

పాలకీడు మండల కేంద్రంలో డిసెంబర్ 07 శుక్రవారం గ్రామ పంచాయతి పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను మండలములో అన్ని గ్రామపంచాయతీలో, మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నోటీస్ బోర్డు పై ఉంచారు. మండలంలోని మొత్తం 22 గ్రామపంచాయతీలకు గాను 186 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నా 07122024 తేది నుంచి 1212 2024 వరకు అభ్యంతరాలు దరఖాస్తుల రూపంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం పాలకీడు నందు ఇవ్వాలి అని ఎంపీడీఓ లక్ష్మి అన్నారు.

## మోర్తాడ్ ఎస్సై ని సన్మానించిన రైతులు

బాల్కొండ, విశాల భారతి



మోర్తాడ్ పోలీసులను రైతులు సన్మానించారు. ఇటివలే వడ్లను దొంగిలించిన దొంగలను మోర్తాడ్ ఎస్సై బి.విక్రమ్ సిబ్బందితో కలిసి దొంగలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఆకుల మోహన్,సక్కరం నారాయణ, ఆకుల రాములు,రత్నపురం బక్కన్న, పోశాన్నా,దేవదాస్ లు ఎస్సై బి.విక్రమ్ సిబ్బంది శౌకత్ అలీ,ప్రసన్న కుమార్, తిరుపతి ని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- గంజాయి, రౌడియిజం, గుండాయిజం లేకుండా చేశాం
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి
- బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ, విశాల భారతి



నియోజకవర్గానికి 3500 నుండి 4500 వరకు రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మోర్తాడ్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ యేడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాల గురించి, అలాగే సంక్షేమ పథకాల గురించి వివరించారు. సమీకృత గురుకులాల ఏర్పాటు ద్వారా విద్యా వ్యవస్థలో సరికొత్త అధ్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల కోసం ఆహార, కాస్మోటిక్ బిల్లులు పెంపుదల చేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించామన్నారు. స్వయం సహాయక సంఘాలకు, పారిశ్రామిక వేత్తలకు రుణాలు ఇస్తున్నామన్నారు. అవినీతి ధరణి పోర్టల్ ను ఎన్ఐసి జాతీయ సంస్థకు అప్పగింత ద్వారా అవినీతికి దూరంగా ఉంచామన్నారు. అనంతరం బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో నియోజకవర్గ ప్రజలకు బాధ్యతతో సేవ చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో గంజాయి, రౌడియిజం, గుండాయిజం లేకుండా చేసానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
08.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



# ఘనంగా వాజేడు ఎస్సై సంతాప సభ

**వాజేడు, విశాలభారతి:**

ఆత్మహత్యకు పాల్పడి అకాల మరణం పొందిన ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీష్ ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం ఆత్మీయ మిత్రులు వాజేడు మండల కేంద్రంలో అత్యంత ఘనంగా సంతాప సభ నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా వెంకటాపురం సిఐ బండారు కుమార్ పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు హాజరయ్యారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఎస్సై హరీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం పలువురు మాట్లాడుతూ వాజేడు ఎస్సైగా విధులు నిర్వహించిన హరీష్ ప్రతి ఒక్కరికి దగ్గరగా ఉంటూ సలహాలు సూచనలు ఇస్తూ విధి నిర్వహణలో కూడా ఎంతో మేలుకో పని చేసేవారని అలాంటి వ్యక్తి అకాల మరణం పొందడం పట్ల పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ నాగారం మాజీ సర్పంచ్ ఆదినారాయణ వాజేడు డిప్యూటీ తాసిల్దార్ రాహుల్ చంద్ర వర్మ వైద్య అధికారి యోషిత విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమిడి నరసింహారావు ఆర్.ఎం.పి వైద్యుల అధ్యక్షులు శంకర్ వాజేడు జర్నలిస్ట్ అధ్యక్షుడు వేణు బాబు, దావూద్ , భీమ్ మీడియా అధ్యక్షుడు జీవన్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు అశోక్, వాజేడు ,వెంకటాపురం మండలాల మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుకను సైతం అక్రమ రవాణా చేస్తే చూస్తూ ఊరుకోం

**పినపాక, విశాలభారతి:**



ఇసుక అక్రమ రవాణా చేసే వారి సమాచారం ఉంటే రెవెన్యూ అధికారులకు నేరుగా తెలపాలని తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియజేశారు. శనివారం పినపాక తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు అక్రమ ఇసుకను మార్కింగ్ చేస్తే ఆ ఇసుకను కార్యాలయానికి తరలించి వేలంవేసేలోపే కొంతమంది అక్రమార్కులు అర్ధరాత్రి తరలిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారి సమాచారం ఉంటే తాసిల్దార్ కార్యాలయానికి తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

- ప్రతి పథకం పేదవారికి చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి
- ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్

**శేరిలింగంపల్లి-విశాల భారతి**



సమావేశంలో మాట్లాడుతున్న గరిపేటి జయపాల్, దివంగత నాయకుడు సురేష్ నాయక్ సతీమణి లక్ష్మీ ప్రసన్న.



దివంగత నాయకుడు సురేష్ నాయక్ కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ,అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి చేరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలన్నారు. కాంగ్రెస్ మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఆ పార్టీ దివంగత నాయకులు సురేష్ నాయక్ సోదరుడు నగేష్ నాయక్ కు డివిజన్ అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా మధుసూదన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఎంబీసీ చైర్మన్ జరిపేటి జయపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో అత్యంత కీలకమైన మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ పట్టిష్టత కోసం కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన సురేష్ నాయక్ మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని సురేష్ నాయక్ కు ఏ మాత్రం తగ్గకుండా ఆయన సోదరుడు నగేష్ నాయక్ కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వం తీసుకొచ్చేలా కృషి చేస్తారని, ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని జైపాల్ తెలిపారు. అనంతరం నగేష్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి తమ కుటుంబం గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కృషి కోసం పనిచేస్తుందని తెలిపారు. తన సోదరుడు సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ తన ఊపిరిగా తన శ్వాసగా రెండు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు.ఒకానొక దశలో కాంగ్రెస్ పార్టీ అస్తిత్వం కోల్పోయే ప్రమాదంలో ఉన్న సమయంలోను తమ సోదరుడు,కుటుంబం కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉండి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చిన దాన్ని తూచా తప్పకుండా అమలు చేసి కొనసాగించమన్నారు.ఇక ముందు,భవిష్యత్తులో పార్టీ అధిష్టానం ఆదేశానుసారం నియోజకవర్గ వ్యాప్తంగా అలాగే మాదాపూర్ డివిజన్లో పార్టీ పటిష్టత కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.డివిజన్ అధ్యక్ష బాధ్యతలను తనకు అప్పగించిన పార్టీ అధిష్టానానికి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా మధుసూదన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ప్రతి పేదవారికి ట్రస్టు తరపున త్వరలోనే సేవా కార్యక్రమాలను చేపడతామని దివంగత నాయకులు సురేష్ నాయక్ సతీమణి లక్ష్మీ ప్రసన్న తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేదవాడికి చేరేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మారెళ్ల శ్రీనివాస్,ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు, హరి,ఓబీసీ నియోజకవర్గ చైర్మన్ హనీఫ్,సద్దాం,ప్రేమ్,సిరాజ్,నరేష్,సదర్,లక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మిరపలో అన్ని రకాల సమస్యలకు ఒకే పరిష్కారం

**డోర్నకల్, విశాలభారతి:**

మిరుపలో అన్ని రకాల సమస్యలకు ఒకే పరిష్కారం నోవా అగ్రి గ్రూప్ సూపర్ లావా 5జి ప్లస్ తోనే సాధ్యం అని ఏరియా మేనేజర్ లునావత్ శ్రీను అన్నారు.శనివారం డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామం రైతు ప్రసాద్ వ్యవసాయ క్షేత్రంలోని ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ సూపర్ లావా 5జి ప్లస్ పనితనాన్ని రైతులకు వివరించారు ప్రస్తుతం ఉన్న వాతావరణం లో భాగంగా ఈ మందు వాడడంతో మిరప తోట ఇగురు పై ముడుతా, క్రింది ముడత పురుగు తో పాటు తోట మంచిగా ఉంటుందని రైతులకు తెలియపరిచారు. అనంతరం రైతు మాట్లాడుతూ సూపర్ లావా 5జి వాడడంతో మిరుపతోట వేపుగా పెరిగి గుబురుగా రావడం జరిగిందని తోటి రైతులు ఈ మందును వాడే అధికా లాభం తీసుకురావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ ఆఫీసర్ చందు, శంకర్, రైతుల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

- తాసిల్దార్ అద్దంకి నరేష్

**పినపాక, విశాలభారతి:**



రెవిన్యూ గ్రామం గోపాలరావుపేట శివారు లోని సర్వే నెంబర్ 128. విస్తీర్ణం 126 .07 గుంటల భూమిని నవోదయ రెసిడెన్షియల్ స్కూలు కొరకు కేటాయించనైనదని తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. ఇటువంటి భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, హెచ్చరిక బోర్డును పాతారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ సర్వేర్ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# మారింది పాలకులే - పాలన కాదు

- ఆరు అబద్ధాలు 66 మోసాలు
- భాజపా జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి

**ధర్పల్లి, విశాల భారతి:**



కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలను ఆరు అబద్ధపు గ్యారెంటీలను 66 మోసాలను సవాల్ చేస్తూ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ధర్పల్లి మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో దినేష్ కులచారి మాట్లాడుతూ.. అబద్ధపు గ్యారంటీలు, హామీలతో ప్రజల్ని వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన అంతా వైఫల్యమె అని అన్నారు. రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధులకు, వికలాంగులకు చేయూత, యువకులకు యువ వికాసం పథకాల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు. రాష్ట్రంలో మారింది పాలకులే గాని పాలన కాదని అప్పుడు కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల దోపిడీ అని ఇప్పుడు మూసి ప్రక్షాళన పేరుతో లక్షన్నర కోట్ల దోపిడీ అని, గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం అప్పులు చేస్తుందని ప్రజాస్వామ్యానికి పాతరేస్తో ఎమ్మెల్యేల ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అప్పుడు ధరణితో 10 లక్షల మంది రైతుల భూములు మాయం కాగా ఇప్పుడు హైడ్రా ఫోర్త్ సిటీ పేరుతో లక్ష ఇండ్ల కూల్చివేతలకు రంగం సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిచ్పల్లి మాజీ ఎంపీపీ గద్దె భూమన్న, ధర్పల్లి భాజపా మండలాధ్యక్షులు లోలం గంగారెడ్డి,భాజపా నాయకులు కర్క గంగారెడ్డి,జిర్ర మహిపాల్ యాదవ్,నరేష్, టి.శ్రీనివాస్, పల్లె రాజన్న, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన విజయోత్సవ సభ

**మేడిపల్లి, విశాలభారతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవ సభను బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేశారు ఈ సందర్భంగా బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలలో ఒక్క రూపాయి నిధులు తీసుకువచ్చిన దాఖలాలు లేవని,అవిశ్వాసం తరువాత వచ్చిన కాంగ్రెస్ పాలనలో 30కోట్ల రూపాయలకి పైగా అంచనా పనుల తో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.



# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

**ధర్పల్లి, విశాల భారతి:**

ధర్పల్లి మండల కేంద్రంలోని పాత గురడి రెడ్డి సంఘంలో కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. ఆర్.భూపతిరెడ్డి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం వల్ల పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు కూడా పక్కగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి తాహసిల్దార్ బి.మాలతి, ధర్పల్లి మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, సిరికొండ మండల అధ్యక్షులు బాకారం రవి, ఇందల్వాయి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చేలిమెల శ్రీనివాస్,అధికారులు ,వివిధ గ్రామాల, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజుకు చేరుకున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరసన దీక్షలు

**ఆర్మూర్, విశాల భారతి**



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం జిల్లా కేంద్రంలో గల ఎన్టీఆర్ చౌరస్తాలో రిలే నిరసన దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయపరమైన డిమాండ్ పరిష్కరించాలని శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్, ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి ద్రుపత్ కుమార్, పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు క్రిపాల్ సింగ్, ప్రధాన కార్యదర్శి కనకాపురం రవీందర్, టిటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ రాములు, ప్రధాన కార్యదర్శి గంగ ప్రసాద్, వివిధ మండలాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీభావం తెలుపుతూ, మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, గౌరవాధ్యక్షులు అష్రాఫ్ అలీ, జలంధర్, రాజు పవిత్రం, నవీన్, హిమబిందు, రేఖ విజయ రజిత స్వప్న కవిత తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
08.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## కాంగ్రెస్ పార్టీనే ఉద్యమకారులను గుర్తించింది

**భీమదేవరపల్లి, విశాల భారతి**

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించింది కాంగ్రెస్ పార్టీనే అని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జేఏసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేస్తే నాడు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులను గుర్తించలేదని నేడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు తగిన గుర్తింపునిస్తుందన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షను గౌరవించి నాడు రాష్టం అందించిందని నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా ఉద్యమకారులకు 250 గజాల ఇంట్టి స్థలం కేటాయించాలన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో భీమ్ భవనానికి నిధులు మంజూరు చేయాలని అలాగే రోడ్డు విస్తరణలో తెలంగాణ స్తూపం, అంబేద్కర్ విగ్రహం తొలగించకుండా చుట్టూ సుందరీకరణ చేపట్టాలని ఆయన మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల మేధావుల రాష్ట్ర కన్వీనర్ రిటైర్డ్ ప్రొఫెసర్ వీరన్న నాయక్ చెప్యాల ప్రభాకర్, ప్రకాష్ యదలాపురం తిరుపతి జయ యాదగిరి మాట్ల వెంకటస్వామి బిక్షపతి ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం తనిఖీ

**ఆర్మూర్, విశాల భారతి**

నందిపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. అంగన్వాడికి వచ్చే పిల్లలకు, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చే సరుకులను పకడ్బందీగా పంపిణీ చేయాలి, కేంద్రానికి పిల్లలను క్రమం తప్పకుండా వచ్చేలా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి. ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.




# గుండ్రా జోజి రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

- **కందగట్ల అనంత ప్రకాష్ సిపిఎం మండల కార్యదర్శి పిలుపు**

**పాలకీడు, విశాలభారతి:**

మండలంలోని గుడి గుంట్ల పాలెం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి కామ్రేడ్ గుండ్రా జోజి రెడ్డి నాలుగో వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పాల్గొని జోజి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ గుండ్ర జోజి రెడ్డి సిపిఎం పార్టీ హుజూర్నగర్ డివిజన్ నాయకునిగా, రైతు సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడిగా, ఉంటూ పేద ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా మండలంలోని జాన్ పాడ్ ప్రాంతంలో పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి తన సహచరుడు దిద్దగుండ్ల నారాయణరెడ్డి తో కలిసి పార్టీ బలోపేతానికి పనిచేశారన్నారు. గ్రామంలో శత్రువుల దాడుల, నుండి దౌర్జన్యాల,నుండి ఎదుర్కొని నిలబడి పార్టీ ప్రతిష్టల కోసం పనిచేశారని ఆయన అన్నారు. ప్రస్తుత కాలంలో పూటకు పార్టీ మారుతున్న రాజకీయ నాయకులను చూస్తున్నామని కానీ జోజి రెడ్డి తను నమ్మిన సిద్ధాంతం కోసం తన ప్రాణం పోయేంతవరకు ఎర్రజెండా నీడన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేశారని, పేద ప్రజలకు అండ దండ ఎర్రజెండా సిపిఎం మాత్రమే అని నమ్మిన వ్యక్తిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు,మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి,మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, నాయకులు బొడ్డుపల్లి వెంకటయ్య,దిద్దకుంట్ల రాంరెడ్డి, నందయ్య, అమరారెడ్డి,గుండ్ర వెంకటరెడ్డి, కుటుంబ సభ్యులు కందుల సుజాత రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

- **గ్రామాల్లో విద్యుత్ సమస్యలను గుర్తించండి**
- **విద్యుత్ ప్రణాళికను వెంటనే రూపొందించండి**
- **బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు**
- **పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**పాలకుర్తి, విశాలభారతి:**

రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి విద్యుత్ అధికారులను హెచ్చరించారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ జనగామ ఇంచార్జ్ డీఈ గణేష్, ఏడీఈతో పాటు దేవరుప్పుల మండలానికి చెందిన విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ దేవరుప్పుల ఏఈలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితునికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు

**శాలిగౌరారం, విశాలభారతి:**

ఉట్కూరు గ్రామానికి చెందిన శీలం కృష్ణ ఇటీవల బైక్ ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సందర్భంగా మాధవరం కలాన్ 200506 పదవ తరగతి బ్యాచ్ మిత్రులందరికీ అండగా నిలుస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద కాలంలో చిన్ననాటి మిత్రులు అండగా నిలవడం పట్ల కృష్ణ వారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీలం కృష్ణకు మిత్రులందరికీ సహకారంతో అందించిన పదివేల రూపాయలను శనివారం యాకన్న చారి, జి రవి, పి సైదులు, కె రమేష్, జి. సైదులు, వి సతీష్ లు కలిసి అందజేశారు.



## ప్రభుత్వం ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- **కలుషితమైన ఆహారం అందిస్తే చర్యలు తప్పవు**
- **కలెక్టర్ బాదావత్ సంతోష్**


**కల్వకుర్తి, విశాల భారతి**

రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలో భోజనం వికటించి ఫుడ్ పాయిజన్ జరుగుతున్న ఘటనలు సందర్భంగా నాణ్యమైన భోజనం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీం అన్నారు. కల్వకుర్తి లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలను ఆకస్మికంగా తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఆహారం కలుషితం కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వారికి వివరించారు. ఏ వస్తువులు ఎన్ని రోజులకు ఒకసారి తీసుకోవాలి.. కూరగాయలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలను కూడా శుభ్రంగా ఏర్పాటు చేసుకోవాలని దాని ద్వారా ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని అన్నారు. వంటగదిలో వెలుతురు ఎక్కువగా ఉండాలి అని సరుకులను నాణ్యత పరిశీలించిన తర్వాతనే వండాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. లేనియెడల కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా శ్యామ్ కుమార్

- **గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒకరికి కృతజ్ఞతలు**

**మహబూబాబాద్, విశాలభారతి:**



రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో వెలువడిన ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా కొరవి మండలం బంచరాయితండ కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు వాంకుడోత్ శ్యాం కుమార్ గెలుపు పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా గెలుపుకై కృషిచేసిన ప్రతి ఒక్క యూత్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు కార్యకర్తలకు నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న. అదేవిధంగా జిల్లాస్థాయిలో అసెంబ్లీ స్థాయిలో మండల స్థాయిలో వివిధ స్థానాల్లో గెలిచిన యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ జాతర రామచంద్రనాయక్ ఆశీస్సులు అందించాలని వారికి నా ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు వారి ఆదేశానుసారంగా నిబద్ధతతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో వస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా చూస్తూ రాష్ట్ర జిల్లా మండల నాయకుల సహకారంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీకి పాటు పడతానని తెలుపుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ దేయమని తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత

**ధర్పల్లి, విశాల భారతి:**

ధర్పల్లి మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ధర్పల్లి ఎస్సై జె.రామకృష్ణ తెలిపారు.విశ్వసనీయ సమాచారం మేరకు ధర్పల్లీ లోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా నిల్వ ఉంచిన 9.90 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేయడం జరిగింది. పిడిఎస్ బియ్యం ఎవరి దగ్గర కొని ఎవరికి అమ్ముతున్నారు అన్న కోణంలో దర్యాప్తు జరుగుతుందని, పిడిఎస్ బియ్యాన్ని ఎవరు అమ్మిన, కొన్న కఠినంగా చర్యలు తీసుకుంటామని ధర్పల్లి ఎస్సై తెలిపారు.





## అర్హులైన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**ఆర్మూర్, విశాల భారతి**

నందిపేట్ డొంకేశ్వర్ మండలాలలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలలో భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ శనివారం పర్యటించి 2021 వరకు డిగ్రీ గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన అర్హులందరూ డిసెంబర్ 9 లోపు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నందిపేట్ మండల పార్టీ అధ్యక్షులు మచ్చర్లసాగర్ నందిపేట్ మండల విద్యావంతులందరూ మార్చిలో జరగనున్న నిజామాబాద్ కరీంనగర్ మెదక్ అదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయాలని కోరారు. ఓయూ జేఏసీ స్థాపించి రాష్ట్రమంతా పర్యటించిన రాజారామ్ యాదవ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల మాజీ ఎంపీటీసీ బాలగంగాధర్, మాజీ ఉపసర్పంచ్ భరత్ సాగర్ నరేష్ శేఖర్ రాజేందర్ అశోక్ విజయ్ శ్రీను నవీన్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు తప్పనిసరి పాటించాలి

- **ఎస్సై రాజ్ కుమార్**

**పినపాక, విశాలభారతి:**



వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని, బండికి సంబంధించిన అన్ని పత్రాలను ఉండేలా చూసుకోవాలని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సీఐ రాజ్ కుమార్ అన్నారు. బయ్యారం క్రాస్ రోడ్ లో గ్రామస్తులతో మాట్లాడ కొత్త నెంబర్ల నుంచి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ మొబైల్ కి వచ్చే ఓటీపీలు అడిగితే ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించారు, ముఖ్యంగా ఫేక్ లోన్ యాప్ ద్వారా, వామహస్తం సామాజిక మాధ్యమాల్లో లింకులు పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం, ఆన్లైన్లో జాబ్స్ ద్వారా వర్క్ ఫ్రం హోం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసగించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కావున జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని సూచించారు. అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరగాళ్ల మాయలో అధికంగా చదువుకున్న వాళ్ళు కూడా పడుతున్నారని ఆయన తెలిపారు. అపరిచితమైన కాల్స్ నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు.

## ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు శ్రమదానం

**పినపాక, విశాలభారతి:**



ప్రతీరోజు తుపాకులు, లాఠీలతో కనిపించే పోలీసులు ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో పలుగులు, పారలతో దర్శనమిచ్చారు. శనివారం జిల్లా ఎస్పీ,మణుగూరు డిఎస్పి ఆదేశాను ప్రకారం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల విధులను తామే స్వయంగా చేస్తూ ఎస్ఐ రాజ్ కుమార్ నేతృత్వంలో శభాష్ పోలీస్ అనిపించుకున్నారు. స్టేషన్ ఆవరణలో ఉన్న గడ్డిని, పిచ్చి చెట్లని తొలగించి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
08.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# పటాన్ చెరులో ఫ్లై ఓవర్ నిర్మించండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి వినతి

పటాన్ చెరు,విశాలభారతి

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్ చెరు పట్టణంలో వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాదులోని ఆర్ అండ్ బి కార్యాలయంలో సీఈ మధుసూదన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు..ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గం లో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు చేపడుతున్న ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో..విస్తరణ మూలంగా పటాన్ చెరు పట్టణంలో వ్యాపార సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఇది అంశంపై అప్పటి సీఈ గణపతి రెడ్డికి సైతం విజ్ఞాపన పత్రాన్ని అందించడంతో పాటు, పటాన్ చెరు పట్టణంలో స్వయంగా పర్యటించడం జరిగిందని తెలిపారు. రహదారి విస్తరణ మూలంగా వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం కలగకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన సీఈ మధుసూదన్ రెడ్డి..ఈ అంశాన్ని జాతీయ రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జిఎంఆర్ వెంట పటాన్ చెరు పట్టణానికి సంబంధించిన వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# హోం శాఖ కోసం షిండే పట్టు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు ప్రమాణం చేశారు. అయితే, మంత్రివర్గ కూర్పుపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం మంత్రిత్వ శాఖల కేటాయింపుపై చర్చలు జరుగుతున్నాయి. ఈ నెల 11 లేదా 12 తేదీల్లో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కూటమి నేతలు తెలిపారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండే హోంశాఖ కోరుకుంటున్నట్లు ఆయన సన్నిహితుడు, శివసేన ఎమ్మెల్యే భరత్ గోగవలే తెలిపారు.





# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

- హాజరైన ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు
- బచ్చుగూడలో ప్రజా పాలన విజయోత్సవాలు

పటాన్ చెరు,విశాలభారతి

ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని ఫిషరీస్ సొసైటీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాంగ్రెస్ నేతలు కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు అన్నారు. శనివారం పటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామపంచాయతీ పరిధిలో పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్టు సాయి కుమార్, నీలం మధు ముదిరాజ్, కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేండ్ల పాటు నిర్లక్ష్యం చేసిన అన్ని వర్గాలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఏడాదిలోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన మార్కు పాలనను చూపిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని విడతల వారీగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీని పూర్తి చేశామని, సంక్రాంతి సందర్భంగా పెట్టుబడి సహాయమైన రైతు భరోసాను సైతం జమ చేస్తామని తెలిపారు. పదేండ్ల పాటు గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికొదిలేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కాట సుధారాణి, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆంబులెన్స్ దొంగను పట్టేశారోచ్

- సినీ ఫక్కీలో పోలీసులు ఛేజింగ్
- ఏఎస్ఐని ఢీకొట్టి మరీ పరారీ
- సూర్యాపేటలో పోలీసుల చాకచక్య వ్యూహం
- రోడ్డుకు అడ్డంగా లారీలు నిలిపివేత
- ఎట్టకేలకు దొరికిన దొంగ

ఎల్బీ నగర్ ,విశాలభారతి:

హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి పారిపోతున్న ఓ దొంగను పోలీసులు వెంటాడారు. పట్టుకున్నారు. ఈ చేజింగ్లో ఓ ఏఎస్ఐ తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన కొన ఊపిరిలో కొట్టిమిట్టాడుతున్నారు. ఆయనను కాపాడేందుకు వైద్యులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఘటన తెలంగాణ, ఏపీలో తీవ్ర సంచలనం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ సమీపంలోని హయత్‌నగర్‌లోని ఓ ఆసుపత్రి ఎదురుగ నిలిపిన 108 అంబులెన్స్ చోరీకి ఓ దొంగ ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టాడు. అంబులెన్స్ ఆపకుండా పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు. సూర్యాపేట పోలీసులు అలెర్ట్ అయ్యారు. సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టించారు. చివరికి దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా, జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.



# బిజెపి బహిరంగ సభకు బయలుదేరిన కార్పొరేటర్ కళ్లెం జీవన్ రెడ్డి

ఎల్బీనగర్,విశాలభారతి:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన వైఫల్యం పై 6 అబద్ధాలు..66 మోసాలతో సాగుతున్న రాష్ట్ర పాలనను నిరసిస్తూ బిజెపి తలపెట్టిన బహిరంగ సభకు హయత్ నగర్ డివిజన్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో వెళ్లడం జరిగింది. ఈ బైక్ ర్యాలీలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప భాతీయ జనతా పార్టీ వివిధ మోర్చాలా సభ్యులు, భారీ సంఖ్య లో సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గుజరాత్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చంద్రకాంత్ పై కాంగ్రెస్ ఎంపీ చామల పిర్యాదు

ఎల్బీనగర్ విశాలభారతి :

గుజరాత్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ పై శనివారం నాడు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఉద్దేశ్యపూర్వకంగా మన కాంగ్రెస్ పార్టీ కి ప్రతిష్టకు నష్టం కలిగించే విధంగా మరియు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై దుష్ప్రచారం చేయడం పై ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు పిర్యాదు పరిశీలించి వెంటనే FIR నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



# సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జక్కిడి శివ చరణ్ రెడ్డి

ఎల్బీనగర్ ,విశాలభారతి:

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటిని నమోదు చేసుకున్న జక్కిడి శివ చరణ్ రెడ్డిని ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అభినందించి శాలువాతో సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి, మరియు ఆరు గ్యారెంటీ హామీల అమలుపై,జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రచురించిన ప్రజా పాలన పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. జిల్లా అధ్యక్షులను మిగతా కమిటీని జక్కిడి పరిచయం చేశారు.



# డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం,విశాలభారతి:

మల్లాపూర్ డివిజన్ పరిధిలో దశల వారిగా అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ భవాని నగర్ కాలనీలో 25 లక్షల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీ కుంటి కృష్ణ, వాసులు ధర్మారెడ్డి, ఇస్మాయిల్, ముత్యంరెడ్డి, జమ్మయ్య, వెంకటరెడ్డి, మధు, తదితరులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫైళ్ల ప్రవీణ్ కుమార్, ఉస్మాన్, సీతాల వీరస్వామి, రఘు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి లో భారీ నిర్మాణం

- రాజకీయ నాయకులకు ఒకలా.
- సామాన్యులకు ఒకలా.
- పెద్దల జోలికి వెళ్ళని రెవెన్యూ అధికారులు
- రాజీవ్ నగర్ కమాన్ పక్కన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం
- సాయిని అమృతం పై చర్యలు తీసుకోవాలి
- దళిత సంఘం నాయకుడు పాశం మల్లేష్మే



డిపల్లి,విశాలభారతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దళితులు 60 గజాలులో చిన్న గుడిసె వేసుకుంటే కూల్చే రెవిన్యూ అధికారులు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ నగర్ కాలనీ కమాన్ పక్కన ప్రభుత్వ భూమి కబ్జా చేసి భారీ నిర్మాణం చేపడుతున్న బోడుప్పల్ మాజీ వార్డు సభ్యులు సాయిని అమృతం, పై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని దళిత సంఘ నాయకుడు పాశం మల్లేష్ రెవెన్యూ అధికారులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములో అక్రమ నిర్మాణంపై తక్షణమే రెవెన్యూ అధికారులు,చర్యలు తీసుకోలేని ఎడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

మేడిపల్లి,విశాలభారతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచర్ల 1 వ డివిజన్ ఫుడ్స్ కాలనీ యందలి అనుమతి లేకుండా నిర్మించిన 2 వ అంతస్తును, 14 డివిజన్ యందు వక్ఫ్ బోర్డు స్థలములో అనుమతులు లేకుండా నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు లను అదే విధముగా 13 వ డివిజన్ యందలి సర్వే నెంబర్ 63 లో ప్రభుత్వ భూమిలో అక్రమముగా నిర్మించిన ఇల్లును మండల రెవిన్యూ అధికారులు కూల్చి వేయడం జరిగినది. కావున ఇక పై ఎవరైనా ఎటువంటి అనుమతి లేకుండా నిర్మాణలు చేపడితే తెలంగాణా మున్సిపల్ యాక్ట్ 2019 అనుసరించి ఎటువంటి నోటీసు లేకుండా చర్యలు కూల్చివేస్తామని కమీషనర్ జి. రామలింగం హెచ్చరించారు.కావున నిర్మాణ దారులు నిర్మాణ అనుమతి తప్పనిసరిగా తీసుకొని నగర అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ గారు ఇట్టి ప్రకటన ద్వారా కోరారు.





# అంగరంగ వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

అడవిదేవులపల్లి, విశాలభారతి:

శ్రీ సోమేశ్వర ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెల్లటూరి రామ్మోహన్ శర్మ వేదాద్రి కోటేశ్వరరావు శర్మ, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 9వ తేదీన టీజర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. వైవిధ్యమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ప్రస్తుతం చివరి దశ షూటింగ్ లో ఉంది.

# బచ్చల మల్లి క్యారెక్టర్ బేస్డ్ మూవీ



: డైరెక్టర్ సుబ్బు మంగాదేవి

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలైె టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుబ్బు మంగాదేవి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. నిర్మాత రాజేష్ గారు నాకు ముందు నుంచి ఫ్రెండ్. రాజేష్ గారికి ముందుగా ఈ కథ చెప్పాను. ఆయనకి నచ్చింది. తర్వాత నరేష్ గారికి చెప్పమన్నారు. నరేష్ గారు సింగిల్ సిట్టింగ్ లోనే ఓకే చేశారు. కథ విన్న వెంటనే సినిమా చేసేద్దామని చెప్పారు. మూర్ఖత్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్. అందరిలో మూర్ఖుడు వుంటారు. కానీ అతనిలో ఈ మోతాదు ఎక్కువ. అది ఎంత ఎక్కువ అనేది ఎస్టాబ్లిస్ చేయడానికి టీజర్ లో పిల్లల చందాల బాక్సు కూడా ఎత్తుకెళ్ళే సీన్ చూపించాం. అలా ఎత్తుకెళ్ళి ఏం చేశాడనేది సినిమాలో చూసినప్పుడు చాలా హై ఇస్తుంది. బచ్చల మల్లి క్యారెక్టర్ గెటప్, లుక్ కి పుష్పతో పోలిక కనిపించింది కదా ... ఈ పోలిక రావడానికి కారణం వుంది. పుష్ప పార్ట్ 1 హీరోది కూలీ క్యారెక్టర్. బచ్చల మల్లి ట్రాక్టర్ డ్రైవర్. వీళ్ళంతా దాదాపుగా ఒకే ఛాయలో వుంటారు. సాఫ్ట్ వేర్ అనగానే డీసెంట్ గెటప్, లుక్ వుంటుంది. అలాగే ఊర్లో పొలం పనులు పనిచేసేవాళ్ళ దాదాపు ఒకేలా వుంటారు. అలా గెటప్ విషయంలో కంపారిజన్ వచ్చింది తప్పా మరొకటి కాదు. బచ్చల మల్లి అనే క్యారెక్టర్ వున్న మాట వాస్తవమే. చిన్నప్పుడు ఆ క్యారెక్టర్ గురించి వినేవాళ్ళం. ఊరు గురించి నిలబడిన హీరోయిక్ క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ వైబ్ తో కేవలం టైటిల్ మాత్రమే పెట్టాం తప్పా ఇది ఆయన కథ కాదు. కథని ఎమోషనల్ గా చెప్పాలని అనుకున్నాం. అలాగే ఇందులో ఒక మంచి ప్రేమ కథ వుంది. ఇప్పుడు ప్రేమకథ చెప్పాలంటే వేరే జోన్ లో చెప్పాలి. ఇప్పుడు మనుషులతో నేరుగా మాట్లాడటమే తగ్గిపోయింది. సోషల్ మీడియాలోనే మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఎమోషనల్ లవ్ స్టోరీలు తగ్గిపోయాయి. పైగా నేను 90లోనే ఊర్లో పెరిగాను. అప్పటి మనుషులు ఎలా ప్రవర్తించే వారు నాకు తెలుసు. అందుకే కథని ఆ జోన్ లో చెప్పాలని అనుకున్నాను.

# సన్నజాజి తీగలా ఖుషీ ఖుషీగా

చూడగానే సన్నజాజి తీగలా కనిపిస్తోంది..! ఎవరు ఈ ముద్దుగుమ్మ? అంటారా.. అతిలోక సుందరి శ్రీదేవి రెండో కుమార్తె ఖుషీ కపూర్. జాన్వీకపూర్ సోదరి. అక్కా చెల్లెళ్లు ఇద్దరూ సెలబ్రిటీ ప్రపంచంలో ఎంతో యాక్టివ్ గా ఉంటారన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా జాన్వీ పెద్ద స్టార్ గా ఎదిగేస్తుండగా, ఖుషీ కపూర్ ఆరంభ దశలో ఉంది. `ది ఆర్చీస్` తర్వాత తదుపరి భారీ సినిమాతో అభిమానుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు ఖుషీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు అంతర్జాలంలో వేడి పెంచుతున్నాయి. తాజాగా నటవారసురాలు ఖుషి చీరకట్టులో ఎంతో స్టైలిష్‌గా అందంగా కనిపించింది. సన్నజాజి తీగలా చీరలో హొయలు పోతున్న వైనం అందరినీ ఆకర్షించింది. ఖుషి ఒడ్డు పొడుగు ఉన్న అమ్మాయి. తన పొడుగు కాళ్ల సొగసును ఈ చీర మరింతగా ఎలివేట్ చేస్తోందని అంగీకరించాలి. మినిమల్ మేకప్ తో ఖుషి చీర లుక్కు ఎంతో అందంగా కుదిరింది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ది ఆర్చీస్ లో ఖుషీ కపూర్ ప్లాస్టిక్ బొమ్మలా కనిపించిందని, తనకు నటన రాదు అని విమర్శలొచ్చాయి. దానికి ఒక అభిమాని స్పందిస్తూ.... ఆమె శ్రీదేవి కూతురంటే ఎందుకు నమ్మలేకపోతున్నారు? నటన అనేది ఒక నైపుణ్యం, కొందరికి సహజమైన ప్రవృత్తి.. వారి నుంచి నటనా నైపుణ్యాన్ని వెలికి తీయడం సులభమే. అయితే ఇది నైపుణ్యం సాధించడానికి అభ్యాసం లాంటిది.. నటీమణులకు గౌరవం అవసరం. .. అని ఒక నెటిజన్ అభిప్రాయపడ్డారు. నైపుణ్యం అనేది పూర్వీకుల నుండి అందుకునే జన్యుశాస్త్రం కాదు. స్టార్ కిడ్‌ని వారి తల్లిదండ్రులతో పోల్చడం సరికాదు. `సినిమా నా రక్తంలో ఉంది` వంటి పదాలను ఉపయోగించినా కానీ... ఎవరికి వారు నిరూపించుకోవాల్సి ఉంటుంది.



# సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్ మూవీగా "ఫియర్" ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

డైరెక్టర్ డా. హరిత గోగినేని



హీరోయిన్ వేదిక లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 70 కి పైగా అవార్డ్స్ లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో "ఫియర్" మూవీ హైలైట్స్ లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ డా. హరిత గోగినేని నాకు సినిమాలంటే ఇష్టం. చిన్నప్పటి నుంచి ఎన్నో సినిమాలు చూస్తూ పెరిగాను. బుక్స్ చదివే అలవాటు ఉంది. కొన్ని కథలు రాసుకున్నాను. క్రమంగా డైరెక్షన్ మీద ఇంట్రెస్ట్ ఏర్పడింది. మూడేళ్ల క్రితం "ఫియర్" సినిమా ఆలోచన మొదలైంది. అయితే అప్పుడు లక్కీ లక్ష్మణ్ ప్రాజెక్ట్ కూడా చేస్తున్నాం. అది కంప్లీట్ అయ్యాక పూర్తిగా ఈ సినిమా మీదే దృష్టి పెట్టాం. వేదిక కంటే ముందు మరికొందరు హీరోయిన్స్ ను అప్రోచ్ అయ్యాం. అయితే వాళ్ల డేట్స్ కోసం ఏడాది పాటు ఆగాలని చెప్పారు. అంత టైమ్ వెయిట్ చేయడం ఇష్టం లేక కొన్నిఆప్షన్స్ చూశాం. వేదిక ముని, కాంచన 3 వంటి మూవీస్ లో బాగా నటించింది. మా సబ్జెక్ట్ కు కూడా చాలా యాప్ట్ అనుకుని ఆమెను సంప్రదించాం. కథ విన్న తర్వాత వేదిక కూడా వెంటనే ఓకే చెప్పింది. నేను అనుకున్న కథలో వేదికను ఊహించుకుంటే ఆమె పర్ఫెక్ట్ అనిపించింది. సినిమా భయం గురించి కాబట్టి ఫస్ట్ టైటిల్ భయం అనే పెట్టాలనుకున్నాం. అయితే అది క్యాచీగా ఉండదని ఫియర్ అని పెట్టా. ఫియర్ అంటే అన్ని భాషలకు రీచింగ్ బాగుంటుంది. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలు యూనివర్సల్ కంటెంట్. అందరికీ నచ్చుతాయి. ఫిలిం ఫెస్టివల్స్ లో కూడా గుర్తింపు పొందడానికి టైటిల్ ఒక కారణమైంది. ఫిలిం ఫెస్టివల్స్ లో ఎన్ని అవార్డ్స్ వచ్చినా మన తెలుగు ఆడియెన్స్ కు నచ్చితే ఎక్కువ సంతోషాన్నిస్తుంది. "ఫియర్" సినిమాను మొదట్లో మల్టీపుల్ లాంగ్వేజెస్ లో చేయాలని అనుకున్నాం. అందరి కంటే ముందే మేము రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినా ఆ వారం మరో రెండు చిత్రాలు కూడా రిలీజ్ డేట్ పెట్టుకున్నాయి. సో మాకు మిగతా భాషల్లో ప్రమోషన్ చేసి సెన్సార్ చేసే టైమ్ ఉండదు. కాబట్టి ఈ నెల 14న తెలుగులోనే రిలీజ్ చేస్తున్నాం. ఆ తర్వాత ఒక్కొక్కటిగా మిగతా భాషల్లో విడుదల చేస్తాం.



# డ్రింకర్ సాయి నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "డ్రింకర్ సాయి" సినిమా నుంచి 'నేల మీది నక్షత్రమా..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'నేల మీది నక్షత్రమా..' లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ ఆకట్టుకునేలా కంపోజ్ చేయగా, చంద్రబోస్ అందమైన సాహిత్యం అందించారు. అనుదీప్ దేవ్ మంచి ఫీల్ తో పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే 'నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా ఆకాశమంత చిలిపితనం అంతరిక్షమంత పసితనం మేఘమాల లాంటి పడుచుతనం మధ్యలోనే ఉరిమే గడుసుతనం నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా...' అంటూ బ్యూటిఫుల్ మెలోడీ గా ఆకట్టుకుంటుందీ పాట.

# ఘనంగా "ఎర్రచీర - ది బిగినింగ్" ట్రైలర్ లాంచ్



బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్ -శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర - ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తోంది. "ఎర్రచీర - ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ నెల 27న "ఎర్రచీర - ది బిగినింగ్" గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. శనివారం ఉదయం సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా రిలీజ్ చేశారు. ప్రముఖ నిర్మాత సి. కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ - "ఎర్రచీర - ది బిగినింగ్" సినిమా ట్రైలర్ బాగుంది. మా సుమన్ ఈ మూవీని పట్టుదలతో పూర్తి చేసి రిలీజ్ కు తీసుకొస్తున్నాడు. సెంటిమెంట్ ఉన్న హారర్ సినిమాలు తప్పకుండా సక్సెస్ అవుతాయి. అలాంటి మంచి కంటెంట్ "ఎర్రచీర - ది బిగినింగ్" సినిమాలో కనిపిస్తోంది. సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా. సుమన్ బాబు బరువు తగ్గి మరిన్ని మంచి మూవీస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. చిత్ర దర్శక నిర్మాత, నటుడు సుమన్ బాబు మాట్లాడుతూ - మా "ఎర్రచీర - ది బిగినింగ్" మూవీకి మొదటి నుంచి ఎంతోమంది పెద్దలు సపోర్ట్ చేస్తూ వస్తున్నారు. హీరో వెంకటేష్ గారి దగ్గర నుంచి ఈరోజు కల్యాణ్ అన్న వరకు మా మూవీకి సపోర్ట్ చేస్తున్నారు. వాళ్లందరికీ చాలా థ్యాంక్స్ చెబుతున్నా. ఈ రోజు మీ అందరి సమక్షంలో "ఎర్రచీర - ది బిగినింగ్" థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. బేబి సాయి తేజస్వినీ మా చిత్రంలో అద్భుతంగా నటించింది. అలాగే కారుణ్య ఒక సీన్ కోసం 2 రోజులు పట్టుదలగా వర్క్ చేసింది. మా సినిమాకు చాలా మంది పెద్ద ఆర్టిస్టులు వర్క్ చేశారు వారంతా సపోర్ట్ చేస్తున్నారు కానీ ఒక్క కమల్ కామరాజు అనే యాక్టర్ మాత్రం మా ఫోన్స్ ఆన్సర్ చేయడం లేదు. ఆయన ఒక హీరో ఈ మూవీలో అయి ఉండి కూడా మాకు ప్రమోషన్ కు రావడం లేదు. ఎంతో కష్టపడి మాలాంటి వాళ్లం మూవీ చేస్తే కనీసం ప్రమోషన్ కు రాకపోవడం బాధాకరం. ఈ నెల 24న ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయబోతున్నాం. 27న మూవీని రిలీజ్ చేస్తాం. ప్రేక్షకులకు మా మూవీ కోసం ఒక కాంటెస్ట్ పెడుతున్నాం. ఫ్యామిలీ ప్యాక్ బిర్యానీ 45 నిమిషాల్లో తిన్న ప్రేక్షకుడికి పది వేల రూపాయలు బహుమతి ఇస్తాం. అన్నారు. దాదాపు 300 థియేటర్స్ లో మా సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నాం. మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.